www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

బుధవారం 27, నవంబర్ 2024 | పేజీలు: 04



# అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లలకు మనోవికాస కేంద్రాలు అవ్వాలి

## తల్లిదండ్రులు పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్చాలి

## మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-నవంబర్ 26:

గోవిందరావుపేట మండలలో అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు మనోవికాస కేంద్రాలు కావాలనీ, తల్లితండ్రులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామంలో 12లక్షల అంచనా వ్యయంతో నూతన అంగన్వాడీ- 4 వ భవనానికి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్‌తో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు 03-06 సంవత్సరాల పిల్లల కు మనో వికాస కేంద్రాలని అన్నారు. ఈ ప్రాంతంలోని పిల్లల పూర్వ ప్రాథమిక విద్యా వ్యవస్థకు ఈ శాశ్వత భవనాల నిర్మాణం ఓ మైలురాయిగా నిలిచింది పోతుందని అన్నారు. ఇది ఒక భవన నిర్మాణం మాత్రమే కాదని దేశ పురోగతిని మార్చే భవిష్యత్తు పౌరులను తయారు చేసే కార్మాగారమన్నారు. మన ములుగు జిల్లాలో మొదటి దశలో 2 కోట్ల 16 లక్షల నిధులతో 18 నూతన అంగన్వాడీ భవనాలను నిర్మించబోవుచున్నామని అలాగే అంగన్వాడీ మిగతా 2లో..



# పనుల నాణ్యతలో తగ్గేదేలే..

- పల్లెల అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుంది
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

వివరాలు 02లో..

# ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి

- కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసి వెంటనే డబ్బులు పడేందుకు ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి



మహబూబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-నవంబర్ 26:

మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి న్యూఢిల్లీ నుండి రాష్ట్రంలోని మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లు, సంబంధిత అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, కేంద్రాలలో గన్ని సంచులు, ప్యాడి క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి రైతులకు వెంటనే డబ్బులు పడే విధంగా సంబంధిత జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సన్న రకం కు బోనస్ డబ్బులు వెంటనే మంజూరు చేయాలన్నారు. మహబూబ్ నగర్ రైతు సదస్సులోపు మిగతా 2లో..

# నిర్మాణ పనుల నాణ్యతలో తగ్గేదేలే..







**(నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)- నవంబర్ 26:**

నియోజకవర్గంలోని పెద్దవంగర మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీరెడ్డి ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా. పెద్దవంగర మండలం, కొరిపల్లిలో సుమారు పన్నెండు లక్షల రూపాయల నిధులతో నూతన అంగ న్వాడీ నిర్మాణ పనుల ప్రారంభానికి శంకు స్థాపన చేసిన లిగౌరవ పాలకుర్తి నియో జకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి హను మాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి. పెద్దవంగర మండలం, గంట్లకుంటలో నిధులతో నూత న సీసీ రోడ్లనిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించిన గౌరవ పాలకుర్తి నియో జకవర్గం శాసన సభ్యురాలు శ్రీమతి హను మాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయని స్తుందని.. తనపై ఎవ్వరు ఎన్ని, అసత్య ఆరోపణలు చేసిన పాలకుర్తి నియోజక వర్గాన్ని రాష్ట్రంలో రోల్ మోడల్‌గా చేయ డమే లక్ష్యంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యత అన్ని రకాలుగా అభివృద్ధి చేయ డమే తమలక్షమని ఎమ్మెల్యే యశస్విని ఝా న్సీ రెడ్డి అన్నారు, గ్రామ ప్రజలతో గ్రామం లో ప్రకటించిన ఎమ్మెల్యే ప్రజల సమస్య లను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు, నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాల ని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమా ణాలు పాటించాలని సూచించారు, గ్రామ స్తులు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల ను త్వరలో హామీ ఇచ్చారు, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి తెలిపారు,గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అందుకు ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

---

## ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి..)

రైతులందరికీ వారి వారి ఖాతాలలో ధాన్యం కొనుగోలు డబ్బులు పడేలా ఆర్థిక శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై రైతులకు అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకు చేరే విధంగా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఆన్లైన్ ద్వారా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, పౌరసరఫరాల కమిషనర్ చౌహన్, తదితరులు పాల్గొని ధాన్యం కొనుగోళ్లపై సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫ రెన్స్ సమావేశ నుండి జిల్లా కలెక్టర్ అం డ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అద నపు కలెక్టర్లు రెవెన్యూ, స్థానిక సంస్థలు, లెనిన్ వత్సల్ టోప్పో, కే.వీర బ్రహ్మచారి, ఆర్డీవో కృష్ణవేణి, డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డీఎస్ఓ ప్రేమ్ కుమార్, డిఎవో విజయనిర్మల, డి హెచ్ఎస్ఓ మరియన్న, డిఎంఓ వెంకటేశ్వర్లు, డి ఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తదితరులతో కలిసి పాల్గొన్నారు.







---

## అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు మనోవికాస కేంద్రాలు కావాలి

(మొదటిపేజీ తరువాయి..)

కేంద్రాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు వంటి వివిధ మౌలిక వసతుల 91 లక్షల 72 వేల రూపాయల బడ్జెట్ మంజూరీ చేయడం జరిగిందని దీంతో మొత్తం 3కోట్ల 7లక్షల 72వేల రూపాయలు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం మరియు అభివృద్ధి కొరకు మంజూరీ చేయడం జరిగిందని అన్నారు. బాల్యం అంటేనే ఎలాంటి ఒత్తిడులు లేని జీవితం అని, ఆట పాటలతో ఆనందంగా కొనసాగే బాల్యంలో పిల్లలకు మన అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కొత్త భవనం పూర్తయిన తర్వాత, పిల్లలకు భద్రత, రక్షణ లభిస్తుందని, చక్కని పోషక ఆహారం అందించడం ద్వారా శక్తివంతమైన రేపటి సమాజాన్ని ఈ అంగన్వాడీ కేంద్రాల్లో రూపుదిద్దడం జరుగుతుందని అన్నారు. విద్య, వైద్యం అత్యంత ఖరీదైన ఈ రోజుల్లో పిల్లలకు నాణ్యమైన చక్కని పౌష్టికాహారం, క్రమశిక్షణా పూర్వకమైన ఆట పాటలతో కూడిన విద్యను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అందించడం జరుగుతుందని, తల్లితండ్రులు ప్రభుత్వ అంగన్వాడీ కేంద్రాల్లో తమ పిల్లలను చేర్పించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కూచన శిరీష స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, ఐసీడీఎస్ సూపర్వైజర్లు, సఖి, డీసీపీయు, సిహెచ్ఎల్, డిహెచ్ఈడబ్ల్యూ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల సర్వతో ముఖాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## -ఎమ్మెల్యే మేఘూరెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

పల్లెల సర్వతో ముఖాభివృద్దే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మేఘూరెడ్డి అన్నారు. మంగళవారం తన స్వగ్రామమైన మంగంపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనం, అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 12,250 కోట్ల విలువగల పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా వనపర్తి నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు 12 కోట్లు మంజూరు కాగా మొట్టమొదట తన స్వగ్రామమైన మంగంపల్లిలో శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టినట్లు ఆయన



తెలిపారు. అనంతరం రైతులకు వ్యవసాయ యోగ్యమైన ఫామ్ ఫండ్స్ వర్మీ కంపోస్ట్ ఫిట్ నిర్మాణాలను గ్రామాలలో సిసి రోడ్లు నర్సరీ చెక్ డ్యాములు గల్లీ కంట్రోల్స్ వంటి పనులను పరిశీలించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టే ఈ పనులు నాణ్యవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య డిఆర్డిఏ పిడి ఉమాదేవి మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్ ఎంపీడీవో సుగుణ తదితరులు పాల్గొన్నారు.





# అన్ని పార్టీల అధ్యక్షుల ప్రధాన కార్యదర్శుల సమావేశం

ఎర్రుపాలెం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి



మిరియాల నాగేశ్వరరావు ఈరోజు ఎర్రుపాలెం మండల అభివృద్ధి అధికారి అధ్యక్షతన అన్ని పార్టీల అధ్యక్షుల ప్రధాన కార్యదర్శుల సమావేశము జరిగినది ఈ సమావేశంలో ఎలక్ట్రోరల్ లిస్టులో సవరణ మార్పులు చేర్పులు గురించి చర్చించుట జరిగినది తదుపరి ఎలక్ట్రోరల్ లిస్టు పిడిఎఫ్ ద్వారా ఆల్ పార్టీ అధ్యక్షులకు అందజేయటం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి గారు బండారు నరసింహారావు గారు కంచర్ల వెంకట్ నర్సయ్య గారు రాజీవ్ గాంధీ గారు బిజెపి అధ్యక్షులు నూతక్కి నరసింహారావు గారు నాయకులు కత్తి రవి గారు జనసేన ఎరుపాలెం మండల అధ్యక్షులు మరియాల నాగేశ్వరరావు టిఆర్ఎస్ పార్టీ తరఫున పంపి సాంబశివరావు గారు తెలుగుదేశం పార్టీ తరఫున అధ్యక్షులు సామేలు గారు సిపిఎం పార్టీ తరఫున దివ్యల వీరయ్య గారు తదితర నాయకులు పాల్గొన్నారు



# రిసోర్స్ పర్సన్ లకు డబల్ బెడ్ రూమ్ లు కేటాయిస్తాం

## కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్

**కంటోన్మెంట్, ఫోకస్ న్యూస్**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రిసోర్స్ పర్సన్స్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ను ఆయన నివాసంలో కలిసారు. రిసోర్స్ పర్సన్స్ చాలా మంది పేదవాళ్లు ఉన్నారని కనీసం ఇంటి అద్దె కట్టడం కూడా కష్టమవుతుందని ఎమ్మెల్యేతో వాపోయారు. తమకు ప్రభుత్వం పేదలకు కేటాయించే డబల్ బెడ్రూం ఇండ్లు ఇప్పించాల్సిందిగా ఆయనకు వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ సానుకూలంగా స్పందించడం జరిగింది. అర్హులైన వారందరికి తప్పకుండా డబల్ బెడ్రూం ఇండ్లు వచ్చేలా చూస్తానని హామి ఇచ్చారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన పేదలందరికి డబల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేస్తుందని, ఆ ప్రక్రియ వేగవంతంగా సాగుతుందని అన్నారు.

**నూతన ఆర్టీవో కార్యాలయాన్ని నిర్మిస్తాం.**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరి ఆర్టీవో కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్. ప్రతిరోజు ఎంతో మంది ప్రజలు కార్యాలయంకు వస్తుంటారని, కార్యాలయం సరైన పద్ధతిలో లేకపోవడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, రాష్ట్రంలోనే రోల్ మోడల్ గా నిర్మించడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో స్వామి, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ జయచందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి యువత ముందుకు రావాలి




## సీనియర్ అంబేద్కర్ వాది జె.బి ముని రత్నం అధ్యక్షతన కంటోన్మెంట్లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 26:**

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పై ఉందని, సీనియర్ అంబేద్కర్ వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక సభ్యులు విశ్రాంత అధికారి జె.బి రత్నం అన్నారు. మంగళవారం రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకోని పికెట్ మారేడ్ పల్లిలోని కంటోన్మెంట్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్టు ఆశా శ్రీరాములు రాజ్యాంగ పీఠికను చదివి ప్రమాణం చేయించారు. విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం జాతీయస్థాయిలో గణతంత్ర అమృత మహోత్సవం నిర్వహించాలని డిమాండ్ చేశారు. సంవత్సర కాలం పాటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగంలోని పీఠిక ప్రతి పౌరునికి సమాన హక్కులను కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగంలో ఉన్న హక్కులను కాపాడడానికి యువతరం ముందుకు రావాలని రాజ్యాంగంలోని హక్కులు అధికారాలు బాధ్యతలు తెలుసుకొని పాటించాలని, జె.బి ముని రత్నం కోరారు. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1న మాల మాల ఉపకులాల సింహ గర్జన సభకు కంటోన్మెంట్ వాసులను భారీ ఎత్తున తరలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేడి రమేష్, సంకి రవీందర్ బాబు, సదానంద్, నర్సింగరావు, సతీష్ కుమార్, లెస్లీ, శ్యాం కుమార్, అరుణ్ కుమార్, అడ్వకేట్ రాజు, సాయికుమార్, రామ్మోహన్, రాజగోపాల్, లక్ష్మణ్, హనుమంతరావు, నరేష్, అడ్వకేట్ భూమి నరసింహ, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వేలో వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే మేఘు రెడ్డి

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనలో భాగంగా ప్రతి ఒక్కరూ సమగ్ర కుటుంబ సర్వే లో అధికారులకు పూర్తి వివరాలు తెలిపి సహకరించాలని ఎమ్మెల్యే మెగా రెడ్డి సూచించారు. మంగళవారం పెద్దమందడి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తన స్వగ్రామమైన మంగంపల్లిలో తమ కుటుంబ వివరాలను సర్వే అధికారులకు తెలిపి వివరాలను నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సర్వే సిబ్బందికి సహకరించి కులగణన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# షీ టీమ్స్, భరోసా, ఏ హెచ్ టి యు పై విద్యార్థులకు అవగాహన సదస్సు

## షీ టీం ఎస్ఐ సునంద

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 26

మహబూబాద్ మోడల్ స్కూల్ నందు షీ టీమ్స్, భరోసా ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో మహబూబాబాద్ ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానుసారంగా అడిషనల్ ఎస్పీ శ్రీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో షీ టీం ఎస్ఐ సునంద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోడల్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు షీ టీం గురించి, దాని యొక్క విధుల గురించి పోక్సో చట్టాల గురించి, ట్రావెల్ షేఫ్ యాప్ గురించి, మరియు బాలల రక్షణ చట్టాల గురించి (జువైనల్ యాక్ట్) అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ సునంద మాట్లాడుతూ షీ టీం ను సంప్రదించి ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని, ప్రత్యేకంగా మహబూబాబాద్ ప్రధాన కూడలిలలో, చౌరస్తాలలో, మండల




కేంద్రాలలో షీ టీం పనిచేస్తుందన్నారు. బాధితులు షీ టీం నెంబర్ 8712656935 కానీ 100 కాల్ చేసి వివరాలు తెలపాలని కోరారు. సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువగా వేధింపులకు గురవుతున్నారని, ఇలాంటి సమయంలో జాగ్రత్తగా ఉండాలే తప్ప అదేర్యపడవద్దని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలను షీ టీం కి అందించి సమస్యను పరిష్కరించుకోవాలని కోరారు. విద్యార్థిని, విద్యార్థులు అందరూ ప్రయాణ సమయాలలో వారికి రక్షణగా ట్రావెల్స్ సేఫ్ యాప్ ని ఉపయోగించి, సురక్షితంగా ప్రయాణించి గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఇట్టి యాప్ గురించి వారి తల్లిదండ్రులకు ,బంధువులకు, స్నేహితులకు కూడా చెప్పి ఉపయోగించుకునేలా చేయాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ %+%. ఉపేందర్ రావు అధ్యాపక బృందం, షీ టీం సిబ్బంది అరుణ,రమేష్,భరోసా స్టాప్ రేణుక తదితరులు పాల్గొన్నారు.




# మాల సోదరులు భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలి

## ఓయూలో 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

## ఆర్టికల్ 341 ప్రకారం షెడ్యూల్ క్యాస్ట్ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చు

## బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 26:

తెలంగాణ రాష్ట్రంలో 30 సంవత్సరాలుగా జరుగుతున్న ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమానికి మాలలు మద్దతు పలికి, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ అన్నారు. ఆర్టికల్ 341 ప్రకారం షెడ్యూల్ క్యాస్ట్ జనాభా దామాషా ప్రకారం వర్గీకరణ చేసుకోవచ్చని అందుకు మాలలు, మాదిగలు చేస్తున్న ఉద్యమానికి మద్దతు పలకాలని ఎవరి జనాభా ఎంత ఉంటే వారికంత రిజర్వేషన్ కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ న్యాయ కళాశాల ఆవరణంలో ఉన్న భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోరెల్లి సురేష్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రజలందరికీ 75వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మాదిగల అస్తిత్వ ఉద్యమానికి మాలలు మద్దతు ప్రకటించి, మాల మాదిగల మధ్య ఉన్న విభేదాలను పక్కన పెట్టాలని అన్నదమ్ముల రాజ్యాంగపలాలు పంచుకోవాలని అన్నారు. ఇంతకుముందు ఉషామహర కమిషన్ కూడా రాజ్యాంగ విలువలకు లోబడి ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అనే తీర్పు మాల సోదరులు గుర్తు చేసుకోవాలని అన్నారు. 2004 చెన్నయ్య కేసు లో కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు రావడం మాలలు మద్దతు మాదిగలకు ఇవ్వాలని అన్నారు. భారత అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాలలు స్వాగతించి మద్దతు ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి అరెకంటి శ్రీకాంత్, నాయకులు సందీప్, వెంకటేష్, రమాకాంత్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# చెడు వ్యసనాలకు బానిసలు కావొద్దు

## సైబర్ నేరాలపై అవగాహన

## మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి

## నాచారం సీఐ రుద్వీర్ కుమార్

నేటి ఫోకస్ న్యూస్, నాచారం:



విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలపై నాచారంలోని జాన్సర్ గ్రామర్ స్కూల్ విద్యార్థి, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఏసీపి చక్రపాణి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఏకాగ్రతతో విద్యను అభ్యసించి, భవిష్యత్తులో మీరు కూడా ఉన్నతమైన ఉద్యోగాలు చేయాలని, అదేవిధంగా తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు సైబరు నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని నాచారం సీఐ రుద్వీర్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం ఎస్ఐ మైబిల్లి పోలీస్ అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలి



## పొన్నాల బాబు ఆధ్వర్యంలో ఘనంగా 75వ రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు.

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 26:

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడం కోసం ఎంతో కృషి చేసిన గొప్ప మేధావి అని, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నాడు కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 2వ వార్డు అన్నా నగర్ లో పొన్నాల బాబు ఆధ్వర్యంలో 75వ భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి.ఎన్ శ్రీనివాస్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మన దేశానికి ఎనలేని సేవ చేశారని, భారత రాజ్యాంగం వలన ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా సమాన హక్కులు పొందారనిమరియు భారత రాజ్యాంగం వలన ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా జీవిస్తున్నారని, భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు గౌరవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ 2వ వార్డు ప్రెసిడెంట్ కుమార్ ముదిరాజ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ దేవులపల్లి శ్రీనివాస్, ప్రకాష్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కట్టెల మండి ధనరాజ్, చంద్రకాంత్ రవి గౌడ్, నరసింహ, మోత్కూర్ మల్లేష్, ప్రవీణ్, బాలరాజ్, దేవరాజ్, కుమార్ గౌడ్, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.